ABN ఆంధ్రజ్యోతి

# 'ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం'



రైతుకు స్ప్రేయర్ అందజేస్తున్న శాస్త్రవేత్తలు

**గార్లదిన్నె, జూన్ 25(ఆంధ్రజ్యోతి):** ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలతో ఆరోగ్యం మెరుగుపడుతుందని రిడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కిష్టప్ప అన్నారు. స్థానిక సంస్థ కార్యాలయంలో గురువారం కొప్పలకొండ, కత్రిమల రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి శాస్త్రవేత్తలు మల్లేశ్వరి, సుధారాణి, వ్యవసాయ అధికారి సోమశేఖర్ ముఖ్య అధితులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంపై వైపు మొగ్గుచూపాలని సూచించారు. ఏఈవో హరి, రిడ్స్ సిబ్బంది సురేష్, రామాంజనేయులు, రాముడు, భాస్కర్, రైతులు పాల్గొన్నారు.



# రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

## గార్లదిన్నె మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్

**అనంతపురం జూన్25(అనంత మేధ)**

గార్లదిన్నె మండల కేంద్రంలో లిరిడ్స్ సంస్థ కార్యాలయంలి నందు కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి నుండి కో ఆర్డినేటర్ డా. మల్లేశ్వరి శాస్త్రవేత్త సుధారాణి మరియు గార్లదిన్నెమండల వ్యవసాయ అధికారి శ్రీ సోమశేఖర్ ఆర్డబ్ల్యూఐ ప్రాజెక్టు గ్రామంలో సి ఎఫ్ ఎల్ డిపథకాల కింద కొప్పలకొండ, కత్రిమాల రైతులకు లికంది విత్తనం ఎల్.ఆర్.జి-133-33లి రకం ను ఒక ఎకరానికి 1 బ్యాగ్ చొప్పున 35 మంది రైతులకు అందించడం జరిగింది. అలాగే రిడ్స్ పీడీ కిష్టప్ప మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని వాటి లాభాలు తెలుపుతూ వర్మీ కంపోస్టు టార్పాలిన్ లు, బ్యాటరీ స్ప్రేయర్ లు రైతులకు అందించారు. శాస్త్రవేత్తలు మెట్ట పంటల సాగు యాజమాన్య పద్ధతులు వివరించారు. మండల వ్యవసాయ అధికారి పి ఎం డి ఎస్ ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె వి కె రెడ్డిపల్లి నుండి డా మల్లేశ్వరి ,డా సుధారాణి , మండల వ్యవసాయ అధికారి శ్రీ సోమశేఖర్ , రిడ్స్ పీడీ కిష్టప్ప , ఏఈఓ హరి, రిడ్స్ సిబ్బంది సురేష్ రామాంజినేయులు రాముడు , భాస్కర్ మరియు రైతులు పాల్గొన్నారు.

